క్లుప్తంగా

బైక్ నుంచి పడి యువకుడి గాయాలు

చౌడేపల్లె: మితిమీరిన వేగంతో వెళ్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించేయత్నంలో బైక్ అదుపు తప్పి మోటార్ సైక్లిస్ట్ తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం సింగిరిగుంట సమీపంలో చేసుకుంది. స్థానికుల కథనం.. పెద్దపంజాణి మండలం తొప్పిరెడ్డిపల్లెకు చెందిన వినోద్(27) బైక్‌లో ఇరికిపెంటలోని తమ బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో సింగిరిగుంటలో ఉన్న తన అత్తగారింటికి వస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించారు.

పేదలకు సేవలందిస్తాం


మాట్లాడుతున్న నారాయణరెడ్డి

పుంగనూరు: మానవత సంస్థ ద్వారా పేదలకు సేవలు అందిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం పెన్షనర్ల భవనంలో నెలవారీ సమావేశం సంస్థ చైర్మన్ నందీశ్వరయ్య, పట్టణ అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చెంగారెడ్డి, సుధాకర్‌రావు, వెంకటేష్, వెంకటముని, వనిత తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

పలమనేరు: పట్టణంలోని నిరాశ్రయులకు స్థానిక సంఘ సేవకుడు మధుమోహన్ ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఇళ్లు లేకుండా రోడ్డుపక్కన, బస్టాండు తదితర ప్రాంతాల్లో రాత్రి పూట చలితో ఇబ్బందులు పడుతున్న అభాగ్యులకు వీటిని అందజేసినట్లు ఆయన చెప్పారు.

నియామకం


వెంకటేష్ నాయక్

రామకుప్పం: మండలంలోని పెద్దతండా పంచాయతీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా బీ.ఆర్.వెంకటేష్ నాయక్‌ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ భరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేష్ నాయక్‌ను స్థానిక సర్పంచ్ మోహన్ నాయక్ అభినందించారు.

ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

పలమనేరు: ట్రాక్టర్ ట్రాలీలకు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండాల్సిందేనని పలమనేరు ఎంవీఐ మధుసూదన్ హెచ్చరించారు. పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, ఇటీవల పలమనేరు ప్రాంతంలో ట్రాక్టర్ ట్రాలీల మూలాన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయని, దీనిపై డ్రైవర్లకు అవగాహన కల్పించి గతంలో రేడియం స్టిక్కర్లను వేయించామన్నారు. ట్రాక్టర్ ట్రాలీలకు వెనకవైపు రెడ్‌లైట్లు, స్టిక్కర్లు లేకుండా ఉండడంతో రోడ్లపై వెనుకనొచ్చే వాహనాల డ్రైవర్లకు తెలియక రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కొందరు డ్రైవర్లు రాత్రిపూట ట్రాలీలను ఆపి వెనుక దాని డోర్‌ను తీసి ఉంచడంతో స్టిక్కర్ ఉన్నా అది కనిపించదన్నారు. ఇందుకోసం ట్రాలి కిందిభాగంతో పాటు సైడ్లలో స్టిక్కర్లను వేయాలన్నారు.

వేడుకగా 'క్రిస్మస్ ఈవ్'


ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవ మహిళలు

పుంగనూరు: పట్టణంలోని సీఎస్ఐ హట్టన్ మెమోరియల్ చర్చిలో ఉమెన్ ఫెలోషిప్ కార్యదర్శి సిర్లీ ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ ఈవ్ కార్యక్రమం నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు ప్రబోధించిన మార్గంలో అందరూ నడవాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ రాకేష్ నిమ్రోద్, రవి, భరత్ భూషణ్, సురేష్, క్రిస్టఫర్, సుమిత్ర, ధరణి, దేవప్రకాష్, హేమలత, సరళ తదితరులు పాల్గొన్నారు.

28న పూలే సంస్మరణ దినోత్సవం

పలమనేరు: పట్టణంలోని టవర్‌క్లాక్ వద్ద ఈ నెల 28 మహాత్మ జ్యోతిరావు పూలే సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు జిల్లా బీసీ సంఘ నాయకులు గోవిందస్వామి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బీసీ ఉద్యోగులు, బీసీ సంఘాల నాయకులు, బీసీ విద్యార్థి సంఘాలు, బడుగు, బలహీన వర్గాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,

ఈరోజు

రక్తదాన శిబిరం

పుంగనూరు: పట్టణంలోని బీఎంఎస్ క్లబ్ ఆవరణలో సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు క్లబ్ అధ్యక్షుడు త్రిమూర్తిరెడ్డి ఆదివారం తెలిపారు. యువత అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని కోరారు.

భారత్ భవితకు రాజ్యాంగమే కరదీపిక

- పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: భారత జాతి ఉజ్వల భవితకు రాజ్యాంగం ఒక కరదీపికలాంటిదని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నాయకులతో కలసి ఆదివారం పూలమాల వేసి నివాళుర్పించి మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదేనన్నారు. ఇది భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలన్న బాపూజీ మాటలను నిజం చేసింది మన ముఖ్యమంత్రి జగనన్నేనన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నామంటే అది డాక్టర్ అంబేడ్కర్ ముందుచూపే కారణమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, రాష్ట్ర కార్యదర్శులు రంగన్న, శ్రీరాములు రెడ్డి, పార్టీ మండలాల కన్వీనర్లు జాఫర్, బాలాజీ నాయుడు, మోహన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహ్లాద, పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రఘునాథ్, వైస్ చైర్మన్ రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగం నాయకులు, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

పెద్దపంజాణి: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ ఎస్. రెడ్డెప్ప అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దపంజాణిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని అలాంటి రాజ్యాంగాన్ని అందించిన ఘనత బీఆర్ అంబేడ్కర్‌కు దక్కుతుందన్నారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మంజునాథ్, అమరనారాయణ, తిప్పయ్య, శివప్ప, తిరవలప్ప, రంగప్ప, రామచంద్ర, జయప్ప, చిన్నరెడ్డెప్ప, పీఎస్ సుబ్రమణ్యం, ఎంఆర్పీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


పలమనేరు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళుర్పించిన పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ

భారత రాజ్యాంగం పవిత్రమైంది

కుప్పం రూరల్: అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ, దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, భారతదేశంలో వివిధ మతాలు, కులాల మధ్య ఏకత్వాన్ని తీసుకువచ్చిన ఘనత ఒక్క రాజ్యాంగానికే దక్కిందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గణపతి, రంగయ్య, మోహన్, రాజ్‌కుమార్, అరవింద్, సయ్యద్ ఆలీ, నాయకులు కుమ్మరేష్, రత్న పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సుబ్రమణ్యం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, ప్రపంచ రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి భారతదేశ స్థితిగతులను బేరీజు వేసుకుని అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కో-కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, నేతలు తజ్‌ముల్ పాషా, జబీవుల్లా, బుర్రా సతీష్, రఘు, యశ్వంత్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కర్లగట్టలో..

శాంతిపురం: కర్లగట్టలోని కాలనీలో అంబేడ్కర్ శిలాఫలకం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ ముఖచిత్రంతో ఉన్న శిలాఫలాకానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, నాయకులు శంకరప్ప, చౌడప్ప, వెంకటేశు, గిరి తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాణ కమిటీ చైర్మన్ బీఆర్.అంబేడ్కర్‌కు పలువురు ఘన నివాళులర్పించారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి అశోక్, ఎన్‌జీఓల సంఘ నాయకుడు నాగేనాయక్ కలసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొన్ని వర్గాలకే పరిమితమైన అధికారం బడుగు, బలహీన వర్గాలకు అందిన రోజున అంబేడ్కర్ ఆశయాలు నెరవేరినట్లవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, నాగరాజ, ఈశ్వర్, నాగ, రాజేష్, జేవీ.నాగరాజ, కమ్మి రెడ్డెప్ప, రాజ, మంజు తదితరులు పాల్గొన్నారు.


పెద్దపంజాణి: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప, మాల మహానాడు నాయకులు


కుప్పం: ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు


పుంగనూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దళిత సంఘ నాయకులు


రామకుప్పం: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ తదితరులు

సోమలలో..

సోమల: మండల కేంద్రంలో ఎంపీపీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ప్రభాకర, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేముల హరినాథ్, సర్పంచులు రెడ్డెప్ప, వెంకటరమణ, వాటర్‌షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి, చెన్నకేశవులు, వాసుదేవకుమార్ ,దళిత నేతలు ఎంవీ.రమణ, తాతమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: స్థానిక అంబేడ్కర్ భవనంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, అంబేడ్కర్ సంఘం గౌరవాధ్యక్షుడు సీతాపతి, వినోద్, మణి, బోయకొండ, అర్జున్, రామచంద్రయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: రాజ్యాంగ దినోత్సవాన్ని రొంపిచెర్లలో వివిధ కుల సంఘాల నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ధనంజయ, రఘునాథ్, నారాయణస్వామి, నూరేషా, ఓబులేసు, సైపుల్లా ఖాన్, సుబ్రమణ్యం, వెంకటేష్, రాజన్న, జమీల్, భాస్కర్, బారేషా, అఫీజుల్లా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.


శాంతిపురం: కర్లకట్ల కాలనీలో..


రొంపిచెర్లలో..


పుంగనూరు: రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో..


సదుం: నివాళులు అర్పిస్తున్న నాయకులు

అమ్మవారి సేవలో డీఎఫ్ఓ

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మను జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్ఓ) చైతన్యకుమార్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈఓ అమ్మవారి శేషవస్త్రం కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే వేదపండితులు ఆశీర్వచనం పలికారు.


ఆలయం వద్ద డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి

మంత్రి, ఎంపీలను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్

పలమనేరు: ఇటీవల పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలను స్వీకరించిన చాముండేశ్వరి, వైస్ చైర్మన్ రవితో కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలని వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. తాము మరింత బాధ్యతగా పలమనేరు అభివృద్ధి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, పట్టణ మాజీ కన్వీనర్, కౌన్సిలర్ మండీసుధా పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, మండీ సుధాను అభినందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక


నగేష్


శంకర్ రెడ్డి

పెద్దపంజాణి: యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ తెలిపారు. ఆదివారం పెద్దపంజాణిలో సమావేశమైన ఉపాధ్యాయులు మండల అధ్యక్షుడిగా నగేష్ (కొలత్తూరు ఎంపీయూపీ పాఠశాల), ప్రధాన కార్యదర్శిగా శంకర్ రెడ్డి(శ్రీరామాపురం ఎంపీపీ పాఠశాల), గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసులు(రాయలపేట ఎంపీపీ పాఠశాల)ను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజప్ప, యూటీఎఫ్ పత్రిక కన్వీనర్ ఎంవీ రమణ, పీసీ బాబు పాల్గొన్నారు.

నమూనా పరీక్షకు 500 మంది హాజరు

పుంగనూరు: దేశవ్యాప్తంగా డిసెంబర్ 3న నిర్వహించనున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సంబంధించి ఆదివారం విద్యార్థులకు నమూనా పరీక్ష నిర్వహించారు. ఆదివారం స్థానిక బసవరాజ ప్రభుత్వ కళాశాలలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఐదు మండలాల విద్యార్థులు సుమారు 500 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఉమాశంకర్‌రెడ్డి మాట్లాడుతూ, శిక్షణలో భాగంగా మోడల్ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరనాథరెడ్డి, ధనుంజయచారి, వేణుగోపాల్, చంద్రశేఖర్‌రెడ్డి, వీరరాజారెడ్డి, మహమ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.


పుంగనూరులో ఎన్ఎంఎంఎస్ పరీక్షలను పరిశీలిస్తున్న ఉమాశంకర్‌రెడ్డి

సదుం: స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఆదివారం ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షను నిర్వహించారు. ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన లహరి(బూరగమంద), వైష్ణవి(బూరగమంద), అర్చన(సదుం)కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు అశోక్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



బంగాళదుంప సాగుకు అనుకూలం

వి.కోట: బంగాళదుంప సాగుకు అనుకూలమైన భూములు మండలంలో ఉన్నాయని, రైతులు దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యాన పంటలను సాగు చేయాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల వెలుగు కార్యాలయంలో రైతు భరోసా కార్యాలయ సిబ్బంది, రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నవంబర్, డిసెంబర్ మాసాల్లో బంగాళదుంప సాగుకు అనుకూలమని, వంకాయ మిరప, టమాట, బంగాళదుంప ఇది వరకే సాగుచేసిన పొలాల్లో మళ్లీ బంగాళదుంప సాగు చేయరాదన్నారు. పొలంలో బ్యాక్టీరియాకు సంబంధించిన సూక్ష్మజీవులు గుర్తించిన పక్షంలో అవి 30 ఏళ్ల వరకు కూడా పొలంలో ఉంటాయని, దీని నివారణకు మందులు పిచికారీ చేయాలన్నారు. అనంతరం మండలంలో బంగాళదుంప పంటలను పరిశీలించారు. పంటను ఆకుమాడు తెగులు ఆశించినట్లు గుర్తించారు. దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సుశీల్, సోమనాథ్, ఉద్యానశాఖాధికారి లక్ష్మీప్రసన్న, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు

కార్తీక దీపోత్సవం

పలమనేరు: పట్టణంలోని కాశీ విశ్వేశ్వరాలయంలో ఆదివారం ఘనంగా కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. పలువురు మహిళలు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకులు కార్తీక దీపోత్సవ ప్రాముఖ్యను వివరించారు.


పలమనేరు: ఆలయం వద్ద దీపాలను వెలిగిస్తున్న భక్తులు

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె-నెల్లిపట్ల రహదారిలోని కుదిరిగానిగుట్టపై ఆదివారం సాయంత్రం బైరెడ్డిపల్లె విశ్వబ్రాహ్మణులు కార్తీక దీపోత్సవాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. రాజేంద్రాచారి, గజేంద్రాచారి, సతీష్ ఆచారి, ఆనందాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామకుప్పం: స్థానిక శ్రీ అన్నపూర్ణాంబ సమేత శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విశేష అలంకరణ చేశారు. సాయంత్రం ఆలయ పరిసరాల్లో మహిళలు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించారు. ఆలయ నిర్వాహకులు ధ్వజస్తంభంపై కార్తీక పౌర్ణమి దీపాన్ని వెలిగించారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల కట్ట కింద శివాలయంలో ఆదివారం సాయంత్రం మహిళలు టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం, వినాయకస్వామి, సుబ్రమణ్యస్వామి ఆలయాలన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

సదుం: మండలంలోని పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఎర్రాతివారిపల్లె అయ్యప్పస్వామి ఆలయం, సదుంలోని అరుణాచలేశ్వరస్వామి, వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి, వీరభద్రస్వామి ఆలయాలు, కొత్తపల్లె శ్రీవారిపాదక్షేత్రం, మత్తుకువారిపల్లె మల్లీశ్వరస్వామి, ఊటుపల్లె మల్లికార్జున స్వామి ఆలయాల్లో పూజలు చేశారు. కార్తీక దీపాలు వెలిగించారు. మత్తుకువారిపల్లెలో శివపార్వతుల కల్యాణోత్సవం భక్తజన సందోహం నడుమ నిర్వహించారు.


రామకుప్పం: ధ్వజస్తంభంపై కార్తీక దీపం


రొంపిచెర్ల: కట్ట కింద శివాలయంలో ..


సదుం: దీపాలు వెలిగిస్తున్న భక్తులు

బడుగు బలహీన వర్గాలకు అండగా సీఎం

సోమల: బడుగు, బలహీన వర్గాలకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉన్నారని వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేముల హరినాథ్ అన్నారు.ఆదివారం ఇరికిపెంట, ఎస్ నడింపల్లె, నంజంపేట పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. హరినాథ్‌తోపాటు అబ్జర్వర్ పీఎల్ఆర్ రాజారెడ్డి, సర్పంచ్ రెడ్డెప్ప ఇంటింటికీ వెళ్లి కరపత్ర ప్రచారం చేశారు. నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అలాగే ఎస్.నడింపల్లెలో వైస్ ఎంపీపీ ప్రభాకర, సర్పంచ్ వెంకటరమణ, నంజంపేటలో సర్పంచ్ వెంకటరెడ్డి, నెల్లిమందలో ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ నడిగడ్డ వెంకట రమణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరు సాంబయ్య, మంజునాథ, మనోహర, చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కరపత్ర ప్రచారం చేస్తున్న అబ్జర్వర్ రాజారెడ్డి

కబడ్డీ పోటీలతో ఫుల్ జోష్


బాలుర జట్ల నడుమ మ్యాచ్

- ముగిసిన రాష్ట్రస్థాయి టోర్నీ

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్-17 బాలుర, బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం రాత్రి ఉత్కఠభరితంగా ముగిశాయి. ఉమ్మడి 13 జిల్లాల నుంచి జట్లు హాజరై తమ సత్తాను చాటాయి. ఆదివారం బాలుర, బాలికల క్వార్టర్ ఫైనల్స్ మొదలుకుని సెమీస్, ఫైనల్స్ వీక్షించేందుకు క్రీడాభిమానులు పెద్దసంఖ్యలో వచ్చారు. కొన్ని జట్ల మధ్య మ్యాచ్‌లు ఆద్యంతమూ ప్రేక్షకులకు ఉత్కంఠనిచ్చాయి. పోటాపోటీగా పాయింట్లు సాధించి, సమ ఉజ్జీలుగా నిలిచిన క్షణంలో ఇరుజట్లతో గెలుపు దోబూచులాట ఆడింది. అయితే చివరి నిమిషంలో రైడింగ్‌కు వెళ్లి సాధించిన పాయింట్‌తో కొన్ని జట్లు కీలక విజయం సాధించడం ప్రేక్షకులకు కావాల్సిన వినోదం, ఉత్కంఠను పంచింది.

మంత్రి, ఎంపీకి కృతజ్ఞతలు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పీవీ మిథున్‌రెడ్డిలకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను చౌడేపల్లెలో సమర్థవంతంగా నిర్వహించారని, చక్కని ఆతిథ్యంతో ఆదరించారని కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలు కూడా పుంగనూరులోనే నిర్వహించేలా చూడాలని క్రీడాకారులు కోరారు.

సేవలకు సత్కారం

పోటీలను దిగ్విజయంగా నిర్వహించిన కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.రామచంద్ర, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్, వెంకటేష్‌తోపాటు దాతలు దామోదరరాజు, యశ్వంత్‌రాజు, రాధాకృష్ణ, పూర్వ విద్యార్థులు మిద్దింటి కిషోర్,పిల్లారి జీవన్, లీలాకుమార్,, వరుణ్‌భరత్, సుధాకర్‌రెడ్డి బృందాన్ని క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, సత్కరించి జ్ఞాపికను అందజేశారు.


కబడ్డీ ఫైనల్స్‌లో తలపడుతున్న చిత్తూరు-శ్రీకాకుళం బాలికల జట్లు